నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
17వ వసంతంలోకి
గురువారం 22 ఫిబ్రవరి 2024 పేజీలు 8



- కృష్ణా జలాలకు సీమకు తరలించిన కెసిఆర్
- లోక్‌సభ ఎన్నికల్లో 50 వేలు మెజార్టీ ఓట్లు ఇస్తే కొడంగల్‌కు బంపర్ ఆఫర్
- 4500 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- సీఎం రేవంత్ రెడ్డి

## వారం రోజుల్లో

# మరో రెండు గ్యారంటీల అమలు







**మహబూబ్నగర్ బ్యూరో మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు కారు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీల మేరకు మరో వారం రోజుల్లో మిగిలిన రెండు గ్యాలరీలను అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేయడం ద్వారా ప్రజల్లో భరోసా కల్పించడం జరిగింది అన్నారు. ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పథకాలులను వచ్చే వారం లోపు అమలు చేసి తీరుతామని ఎందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని సీఎం వెల్లడించారు. బుధవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలోని కోసిగిలో రూపాయలు 4500 కోట్లతో అభివృద్ధి పనులకు స్థాపన చేశారు. నారాయణపేట ప్రజలు గత 70 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 69 జీవోను మార్చి లక్ష 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకుగాను నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని శంకుస్థాపన చేశారు. దీంతోపాటు కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించి మెడికల్ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీ నర్సింగ్ కాలేజీ ప్రధాన రహదారులకు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభం అయ్యేలా శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జల తోపిడి నిధులతోపిడి అవినీతి అక్రమాలు నారా స్థాయికి చేరుకొని పనులు లేక వలస వెళ్లే పరిస్థితి దాపురించిందన్న. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వివక్షకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడ ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను గాలికొదిరి కృష్ణా జలాలను రాయలసీమకు తరలించి ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం కలిగించారని ఆరోపించారు. అదేవిధంగా పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు హోదా కల్పిస్తామని గతంలో ఇక్కడ నరేంద్ర మోడీ పూర్తిగా హామీని విస్మరించాలని విమర్శించారు. బిజెపి టిఆర్ఎస్

మిగతా 2లో

## భూత్పూర్ వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం

- నవ వరుడుతో పాటు ఇద్దరు మృతి







**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామం వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నవ వరుడితో పాటు, మరో ఇద్దరు మృతి చెందగా, నవవధువు తీవ్రంగా గాయపడింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ సమీపంలోని మణికొండకు చెందిన పవన్ (27)కు ఈనెల 15న అనంతపురం జిల్లా పాపిలి మండలం ఎస్సైగా పనిచేస్తున్న వెంకటరమణ (57) దంపతుల కుమార్తె అనూషతో వివాహం జరిగింది. ఈ క్రమంలో మణికొండలో బుధవారం విందు కార్యక్రమాలను ముగించుకొని కారులో అనంతపురం జిల్లాకు నవ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో అతి వేగంగా వెళుతున్న ఏపీ 02 బీఆర్ 2556 కారు అన్న సాగర్ గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకు వెళ్లి చెట్టును ఢీకొట్టింది.

మిగతా 2లో

## మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే..

# దేశ ప్రఖ్యాతి పెరిగింది

- 500 సంవత్సరాల క్రితం రాముని గుడి పడగొడితే కాంగ్రెస్ ఏం చేయలేదు
- ప్రతి గ్రామానికి వ్యవసాయ డ్రోన్
- బ్యాంకులో ప్రతి మహిళా సంఘానికి 20 లక్షల రుణాలు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాలుగు కోట్ల పైగా ఇండ్లు కేటాయిస్తే శనీశ్వరుడైన కెసిఆర్ అడ్డుకొని డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రజలకు శటగోపం పెట్టారని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర బుధవారం వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 500 సంవత్సరాల పైగా ఇతర దేశాల నుండి వచ్చిన బాబర్ అక్రమంగా రాముని గుడి పడగొట్టాడని కానీ కాంగ్రెస్ మాత్రం గుడిని నిర్మించకుండా అడ్డుకున్నదని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ధైర్యంతో రాముని గుడి నిర్మించాడని ఆయన గుర్తు చేశారు. ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రపంచంలోనే దేశం ప్రఖ్యాతి పెరిగిందని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి వ్యవసాయ డ్రోన్లు ప్రధాని కేటాయించడం జరుగుతుందని దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రధాన నరేంద్ర మోడీ పేద కుటుంబంలో జన్మించి, జీవనం సాగించాడని, ప్రతి నిరుపేద ఇంటికి ఉచిత కరెంటు వంటగ్యాస్ ఆయుష్మాన్ భరత్ వంటి పథకాలతో ఐదు లక్షల ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.

మిగతా 2లో

## దేశ ప్రఖ్యాతి పెరిగింది

(మొదటిపేజీ తరువాయి)

రైతులకు నాలుగు నెలలకు ఒకసారి డబ్బులు ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాడని ఆయన అన్నారు. గతంలో ధనవంతులకే బ్యాంకు ఖాతాలు ఉండేవని పేదవారికి ఖాతా కావాలంటే గ్యారెంటీ అవసరం ఉండేదని నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత బ్యాంకులో జీరో అకౌంట్ తెరిచి ధనవంతులతో సమానం చేశాడని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా టాయిలెట్లు నరేంద్ర మోడీ నిర్మించారని ఎమ్మెల్యేలు ఎంపీలు ఎక్కువ శాతం మగవారు ఉండేవారని ప్రస్తుతం నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి 100 ల్లో 33 మంది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఉండాలని నిబంధనలు తీసుకొచ్చాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి, డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, శాంత కుమార్, పవన్ కుమార్ రెడ్డి, కొండా ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డుప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

దీంతో కారులో ఉన్న వెంకటరమణ, పవన్తో పాటు డ్రైవర్ చంద్ర (25) అక్కడికక్కడే మృతి చెందారు. నవవధువు అనూషకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై శ్రీనివాస్లు చేరుకొని గాయపడ్డ అనూషను హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మరో రెండు గ్యారంటీల అమలు

(మొదటిపేజీ తరువాయి)



రెండు పార్టీల ఎజెండా ఒక్కటేనని త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు లబ్ధి పొందేందుకు ప్రజల ముందుకు వస్తున్నాయి రెండు పార్టీలు మరోసారి మోసం మోసపోవద్దన్నారు. తాను ముఖ్యమంత్రిగా గెలుపొందిన 60 రోజుల్లోనే కొడంగల్ నియోజకవర్గానికి 4500 కోట్ల రూపాయలతో పనులు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 50 వేల మెజార్టీ ఓట్లు అందిస్తే ఇదే తరహాలో కాంగ్రెస్ పెద్దలను ఒప్పించి ప్రభుత్వం ద్వారా ఈ నియోజకవర్గానికి మరో 4500 కోట్ల అభివృద్ధి పనులు నిధులు వెచ్చిస్తానని హామీ ఇచ్చారు. ఇది కొడంగల్ కు బంపర్ ఆఫర్ అన్నారు. నారాయణపేట కొడంగల్ , మక్తల్ పరిగి నియోజకవర్గం కు తాగునీటిని తాగు నీటిని అందించడం ద్వారా ఈ ప్రాంత ప్రజలను ఆదుకుంటామన్నారు. ఈ బహిరంగ సభలో రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్పీకర్ గడ్డం ప్రసాద్, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీహరి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పరణిక రెడ్డి, కే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కే దామోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ చిన్నారెడ్డి డాక్టర్ మల్లురవి, గుర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప యాత్ర పోస్టర్ విడుదల




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయసంకల్ప యాత్ర ఈనేల23వ తారీఖున కల్వకుర్తికి వస్తున్న సందర్భంగా కల్వకుర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి విజయసంకల్ప యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈసంధర్భంగా ఆచారి మాట్లాడుతు 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాబోతుందని ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట దర్నా



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక పోకడలతో ముందుకు సాగిందని, ఈ ప్రభుత్వమైనా సోయి తెచ్చుకొని విద్యార్థుల పక్షాన ఉంటుందంటే విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయక విద్యార్థులకు ఇబ్బందులు గురవుతున్నారని, అదే విధంగా గత ప్రభుత్వాన్ని అయితే విద్యార్థులు అందరం కలిసి ఏ విధంగా అయితే గద్దె దించామో అదేవిధంగా ఈ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుందని విద్యార్థులకు కావలసిన మీ 6 గ్యారంటీలు కావు, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ అవసరం అని ఆయన పేర్కొన్నారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులు వాళ్ళ ఉన్నత చదువులకు పోవాలంటే సర్టిఫికేట్ అవసరం ఉంటుంది కానీ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ రాక సర్టిఫికెట్స్ కళాశాల యజమాన్యం ఇవ్వకపోవడం వల్ల విద్యకు దూరమైపోతున్నారు పేద మధ్యతరగతి చదివే ప్రభుత్వ కళాశాలలో ఇదే పరిస్థితిని ఈ ప్రభుత్వం సోయి తెచ్చుకొని ఇకనైనా స్కాలర్షిప్లు రిలీజ్ చేయకపోతే పెద్ద ఎత్తున నీ మంత్రులను మీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో, అదేవిధంగా ప్రగతి భవన్‌ను ఎక్కడికక్కడ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, జిల్లా ఖేల్ కన్వీనర్ కేదారనాథ్, ప్రత్యుష, రమ్య, సంగీత, కార్తీక్, నవీన్,నితీన్, అరవింద్,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధ వారం ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సుమతి ,వేమన, నన్నయ్య ,జానపద గీతాలు, నీతి పద్యాలు, దేశ భక్తి గీతాలు తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశభాషలందు మన మాతృ తెలుగుభాష గొప్పదని, రచయితలు, కవులు, గురించి తెలుగు భాష ఔన్నత్యాన్ని మాధుర్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శేఖర్, ఉపాధ్యాయులు నల్లే శివరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో దాదాపు 4400 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవ సందర్భంగా, బీమా కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా కోస్గికి విచ్చేసిన రేవంత్ రెడ్డి ని దేవరకద్ర మండలం. చిన్న రాజామూర్ గ్రామానికి చెందిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వెదురుతో తయారుచేసిన బుల్లెట్ బైక్ ను జ్ఞాపికగా అందజేయడం జరిగింది.అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబిసిసెల్ మండల అధ్యక్షులు ఒన్నడి గోపాల్ దేవరకద్ర యువజన నాయకులు భరత్ కుమార్ ప్రేమ్ కుమార్ సైబ శ్రీను అల్లి రాజయ్య అంగిల్ల రాములు గొల్ల బాలయ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల



**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ 1,3, మరియు 5 (రెగ్యులర్/బాక్లాగ్) డిసెంబర్ - పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్, బుధవారం విడుదల చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్ ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల యాజమాన్యం, ఆధ్యాపకులు ఇతర సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసి ఫలితాలు మరింత మెరుగుపర్చాలని అన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్ కుమార్, డా. మధుసూదన్ రెడ్డి, డా. చంద్రకిరణ్, డా. విజయ లక్ష్మి, డా.అరుంధతి రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పరీక్షల పునర్మూల్యాంకనము కు దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు ఈ నెల 29 లోపు వారి కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పునర్మూల్యాంకన నమునా దరఖాస్తు పత్రం మరియు పరీక్షా ఫలితాలను పాలమూరు విశ్వ విద్యాలయ వెబ్సైట్ ద్వారా పొందవచ్చన్నారు.

## మీ పిల్లలు జాగ్రత్త .. పిల్లల్ని ఎత్తుకెళ్లే గ్యాంగ్ దిగింది..!





**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎందుకైనా మంచిది తల్లీ.. మీ పిల్లలను భద్రంగా చూసుకోండి. అనుమానాస్పద వ్యక్తులు మీ ప్రాంతాల్లో సంచరిస్తే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. గద్వాల జిల్లాలో పిల్లల్ని అపహరించే గ్యాంగ్.. సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. బుధవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో గద్వాల జిల్లా కేంద్రంలోని పెద్ద అగ్రహారం గ్రామంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక మహిళను గ్రామస్తులు పట్టుకున్నారు. విచారించగా తమ వద్ద కత్తులు, గ్లౌస్లు తదితర సామగ్రిని గ్రామస్తులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఎక్కడ నుండి వచ్చావని మహిళను ప్రశ్నించగా పొంతన లేకుండా వేరే వేరే ప్రాంతాల పేర్లు చెప్పిందన్నారు. దగ్గరకు వచ్చే గ్రామస్తులను సైతం విచక్షణ రహితంగా కొరకడం చేసిందని గ్రామస్తులు తెలిపారు. చివరకు సదరు మహిళను గద్వాల రూరల్ పోలీసులకు అప్పగించారు.

## పది ఇంటర్నల్ మార్కుల పరిశీలన



**కృష్ణ మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖ అదేశాల మేరకు జిహె చ్ఎం నిజాముద్దీన్ అధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేశారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ, కున్సీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్మెంటు(ఎఫ్ ఏ) ఫలితాలు, విద్యార్థులు రాసే ప్రాజెక్టు వర్క్,రికార్డుల, నోటు పుస్తకాల వాటిపై ఉపాధ్యాయులు విద్యార్థులకు కేటాయించిన 20 ఇంటర్నల్ మార్కుల అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రాబోయే పది పరీక్షలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచనలు, సలహాలు సూచించారు. ఉపాధ్యాయ బృందం నాగరాజ్, శ్రీనివాసులు, రంగారావు, గోపాల్, శివకుమార్, మహేష్, జ్యోతి లక్ష్మి, రఘు, ఖాసింఅలీ, శ్రీశైలం, నారాయణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కి మరియు సిబ్బంది హాజరు రిజిస్టర్ ను మరియు పనితీరును అడిగి తెలుసుకొని,పరిశీలించడం జరిగింది. అదేవిధంగా శివేంద్ర ప్రతాప్ ను సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఎంపీడీవో, ఏపీవో శ్రీనివాసులు మరియు మండల నాయకులు కిషన్ రావు, కొండన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం



**నారాయణపేట మేజర్న్యూస్:** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు అందించే జీవో 69 నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని అఖిల పక్ష నాయకులను ఒక్కటిగా చేసి మహా పాదయాత్ర చేసిన జల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అనంత్ రెడ్డినీ బికెయస్ జోనల్ కార్యదర్శి వెంకోభా ఆధ్వర్యంలో ఈ ఎత్తిపోతలకు పరిపాలన అనుమతులు మంజూరు అయినందుకు సన్మానం చేశారు. అనంత్ రెడ్డి మాట్లాడుతూ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం పోరాటం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అఖిలపక్ష నాయకులు వెంకట్రామారెడ్డి రాములు, హెచ్.నర్సింహా, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** బీరప్ప ఉత్స వాల్లో భాగంగా కుర్వ బాలు పిలుపు మేరకు స్వగృహానికి హాజరయ్యారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన కుర్వ బాలు దంపతులు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, కుమ్మరి నర్సింలు, రవీందర్ రెడ్డి, నరేష్, జయన్న, నీలి నరసింహులు, రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# జీవిత లక్ష్యాలను చేరడానికి అపజయాలేనే మెట్లుగా మలచుకోవాలి

**: జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్**





**గద్వాల మేజర్ న్యూస్:** విద్యార్థులు తమ లక్ష్య సాధనలో ఎదురయ్యే అపజయాలను స్పిరిట్ గా తీసుకుంటూ ముందుకు వెళితేనే తమ లక్ష్యాలను చేరుకుంటారని జిల్లా ఎస్పీ రితిరాజ్, తెలిపారు. గద్వాల్ పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడుకోలు సమావేశ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరే క్రమంలో వచ్చే అడ్డంకులను, అపజయాలను మెట్లుగా మార్చుకొని అధిగమిస్తేనే తమ లక్ష్యాన్ని చేరుకుంటారని ఆ దిశగా విద్యార్థుల అడుగులు వేయాలని అన్నారు. తమకు వచ్చే ప్రతి అడ్డంకిని తమకు అనుకూలంగా మల్చుకోవాలని, అపజయాలను స్పిరిట్ గా తీసుకోవటం అలవర్చుకోవాలని అప్పుడే తమ డ్రీమ్స్ ను చేరుకుంటారని అన్నారు. విద్యార్థులు ప్రతి రోజు తమ లక్ష్యాన్ని గుర్తు చేసుకోవాలని, అలాగే ప్రతి రోజు తమ అలవాట్లను గుర్తు చేసుకొని వాటిలో తమ లక్ష్యాన్ని చేరేందుకు అడ్డంకిగా ఉన్నా అలవాట్లను వదులుకోవాలని, ఉపయోగపడే అలవాట్లను మెరుగుపరుచుకోవాలని అన్నారు. అందులో భాగంగా సోషల్ మీడియా కు కొంత సమయం ఇవ్వాలి కానీ రోజు మొత్తం దానిలోనే ఉంటు సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. కష్టపడకుండా గోల్స్ ను అశించవద్దు అనీ, ఎక్కువ సమయం మంచి బుక్స్‌ను చదివేందుకు ఉపయోగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమ గోల్‌కు, తమ తల్లిదండ్రులకు, తనకు ప్రియరిటిని ఇచుకున్నాకే స్నేహితులకు ఇవ్వాలని సూచించారు. కొత్త కొత్త తప్పులు చేయలని కానీ చేసిన తప్పులను మళ్లీ చేయవద్దు అని అప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. మహిళ విద్యార్థులు తమ లక్ష్యాలను తల్లిదండ్రుల ముందు ఉంచాలని, ఇతరుల పై ఆధారపడకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగేందుకు విద్య ఒక్కటే మార్గం అని, చిన్న చిన్న సమస్యలకు బయపడొద్దని అన్నారు. జీవితంలో స్థిరపడినాకే వివాహాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి హృదయ రాజు, ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపకులు బాలకృష్ణ, శిరీష బోరవెల్లి పవన్ కుమార్, శేఖర్, కలీముల్లా, గీతా, అనూష సుతారి గోపి ఎస్. నరసింహులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలి - డిఎస్ఆర్ రాజేందర్ సింగ్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్న్యూస్:** ఎంవిఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తిలో బుధవారం నిర్వహించిన బిఎఫ్ఎస్ఐ సర్టిఫికెట్ ప్రోగ్రాం ముగింపు సమావేశం నిర్వహించారు .కార్యక్రమానికి ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్ జాయింట్ డైరెక్టర్ కళాశాల విద్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజేందర్ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించుటకు కళాశాలలో అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐఐటి మరియు మార్బ్, స్వయం వేదికలుగా అందుబాటులో ఉన్న ఇతర సర్టిఫికెట్ కోర్సులను విద్యార్థిని విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు .బి ఎఫ్ ఎస్ ఐ వంటి కోర్సుల ద్వారా సాఫ్ట్ స్కిల్స్ మరియు బ్యాంకింగ్ స్కిల్స్ లో శిక్షణ అందించినందుకు ఐసిటి అకాడమీ వారిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రప్రథమంగా ఎంవీఎస్ కళాశాల ఈ దిశగా అడుగులు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు .ఈ సందర్భంగా కళాశాల కమిషనర్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ ను గుర్తుచేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివి ఐఏఎస్ సాధించడం వల్ల ఆయన ప్రభుత్వ కళాశాల విద్యార్థికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. కేవలం సాంప్రదాయక డిగ్రీలు ఉద్యోగాల కోసం సరిపోవని వీటితోపాటు నైపుణ్య ఆధారిత సర్టిఫికెట్ కోర్సులు నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు సాధించడం సులభం అవుతుందని అన్నారు .కళాశాల భవిష్యత్తులో అత్యుత్తమ నేక గ్రేడ్ ను సాధించడానికి అధ్యాపకులు అందరూ సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని సూచించారు .రిపబ్లిక్ డే పరేడ్లో బంగారు పతకం సాధించిన ప్రవీణ్ కుమార్ ను ,అగ్ని వీర్ ఉద్యోగం సాధించిన కుమారి అనితను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి మాట్లాడుతూ ,ఈ సర్టిఫికెట్ కోర్సును ఐసిటి అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో జనవరి 23 నుండి ఫిబ్రవరి 9 వరకు నిర్వహించారని తెలిపారు. సర్టిఫికెట్ కోర్సులో బీకాంకు చెందిన 63 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకుని 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా గణితశాస్త్రం అర్థశాస్త్రం మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాలు నిర్వహించబోయే మూడు జాతీయ సదస్సుల బ్రోచర్లను ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్ రాజేందర్ సింగ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐసిటి అకాడమీ ప్రతినిధులు గోపాల్ రెడ్డి ,గౌస్ బాషా, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డాక్టర్ రంగ సూర్యనారాయణ, డాక్టర్ జి రాజేందర్ ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సత్యనారాయణ గౌడ్, ఈశ్వరయ్య, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ రాములు, డాక్టర్ తిరుపతయ్య, డాక్టర్ మల్లికార్జున్, రాఘవేందర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, తెలుగు విభాగం ఆధ్వర్యములో " అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగం వారు సృజనాత్మక రచన-నైపుణ్యాలు " అనే అంశంపై సర్టిఫికేట్ కోర్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, సమాజన్ని నిక్షితంగా పరిశీ లిస్తే భావానా శక్తి పెరుగుతూదని తద్వారా సృజనాత్మక నైపుణ్యాలతో మంచి కవిత్వం వ్రాయగలుగుతారాని, మాతృభాష ప్రాముఖ్యతను, మాతృభాష గోపతనాన్ని తెలియజేశారు. తెలుగు విభాగ అధిపతి ఎంహెచ్ నాగభూషణం మాట్లాడుతూ.. తల్లి బడిలో మొట్టమొదట నేర్చుకున్న భాషా మాతృభాషా బ్రహ్మ సృష్టి చేస్తే కవి సృజనాత్మక శక్తితో కావ్యాలను సృష్టిస్తారని, ప్రజలను చైతన్యవంతులుగా చేస్తారని ఉదాహరణకు శ్రీ శ్రీ, సి.నా.రె మొదలగు కవితలను వినిపించారు. అలాగే కళాశాల ఐక్యూఏసీ కో ఆర్బినేటర్ డాక్టర్. పి. లవీన మంజులత. సీనీయర్ అధ్యాపకులు కృష్ణ మూర్తి మాట్లాడుతూ తెలుగు విభాగం వారు "సృజనాత్మక రచన - నైపుణ్యాలు "పై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించడం హర్షణీయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి డా. వెయటేశ్వరమ్మ, తెలుగు అధ్యాపకులు ఎస్ శంకర్, వెంకటేశ్వర్లు, ప్రశాంతి, డి. రాములు, కృష్ణయ్య, కళాశాల ఏఓ మగ్బుల్ అహ్మద్ తదితర అధ్యాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాజులపేట పాఠశాలలో స్కూలుకిట్ల వితరణ



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** హైదరాబాదుకు చెందిన గూంజు స్వచ్ఛంద సంస్థ బుధవారం గాజులపేట గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు స్కూలుకి కిట్లు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు వరదాసు మరియు మల్లేష్ ఉన్నత పాఠశాలకు 250 కిట్లు ప్రాథమిక పాఠశాలకు 100 కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వారి విద్య కొరకు తోడ్పడుటకు గాను స్కూలుకు కిట్లను పంపిణీ చేశామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు బూట్లను కూడా ఇస్తామని తెలిపారు.గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలకు ఆట వస్తువులను అందించారు.గుంజు సంస్థకు ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పియులో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో లా కళాశాల ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు కోసం బుధవారం విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణలో భాగంగా మూడవ రోజు పిజి కళాశాల నుండి మెయిన్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. జేఏసీ చైర్మన్ బత్తిని రాము మాట్లాడుతూ ,పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందని ఉమ్మడి జిల్లా నుండి అత్యధికంగా లాయర్లు, ఇంజనీర్లు, జడ్జిలను తయారు చేసే దానికోసం యూనివర్సిటీ వేదిక కావాలని అందుకోసం ఈ రెండు కోర్సులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ,పిడిఎస్ యు, బిఆర్ఎస్వీ, స్వేరో స్టూడెంట్ యూనియన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తదితర విద్యార్థి సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# పశువులకు థైలేరియా వ్యాధి నివారణ టీకాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో క్రాస్ బ్రీడ్ జెర్సీ, హెచ్ ఎఫ్ ఆవులకు, మూడు నెలలు దాటిన క్రాస్ బ్రీడ్ ఆవదులకు థైలేరియా వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు 140 క్రాస్ బ్రీడ్ జెర్సీ, హెచ్ ఎఫ్ ఆవులు, దుడలకు వ్యాధి నివారణ టీకాలు అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జేవివో వెంకట రమణమ్మ ఎల్ ఎస్ ఏ శ్రీనివాసులు బద్రీనాథ్ ఓఎస్ కృష్ణయ్య వైఎస్ రాములు తదితరులున్నారు.

# విద్యార్థులలో ప్రయోగ నైపుణ్యతను పెంపొందించాలి

## - జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలోని 20 మండల కేంద్రాలలో నేడు మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలకపల్లిలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పేపర్ ను విడుదల చేసి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్ర సాంకేతికతను, ప్రయోగ నైపుణ్యాలను, ఆలోచన శక్తిని పెంపొందించడానికి ఇటువంటి టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడతాయని అన్నారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులు తేదీ 23.02.2024 న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ లో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు . జిల్లాస్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారు.మండల స్థాయి లోగెలిచిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు ప్రత్యేకంగా అభినదించారు.

# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోండని క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసా రాఘవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మి చర్ల రమేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల ను పంపిణీ చేశారు, అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాఘవేందర్, రమేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు, మాతృభాషను చిన్న చూపు చూడొద్దని, పర భాష పై పట్టు సాధించాలని కోరారు, విద్యార్థులకు ఎల్లప్పుడూ క్లాస్మేట్ క్లబ్ అండగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు, ఈ సందర్భంగా 133 మంది విద్యార్థులకు ప్యాడ్, పెన్ను లు అందజేశారు, ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ జిల్లా బాద్యులు శ్రీధర్, కృష్ణయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర మంత్రి, జాతీయ ఉపాధ్యక్షురాలును కలిసిన కౌకుంట్ల మండల భాజపా నాయకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో విజయ సంకల్ప బస్సు యాత్రలో భాగంగా కౌకుంట్ల మండల కేంద్రంలో హాజరైన కేంద్ర మంత్రివర్యులు బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి మరియు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో సన్మానించిన కౌకుంట్ల మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మండల నాయకులు, ఈ కార్యక్రమంలో బడుగుల రాజేందర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి ,రేకంపల్లి రవి, వడ్ల బాలరాజ్, కోట్ల శ్రీను ,అనిల్, మహేశ్ , వెంకట్, కృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సైకి ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇటీవల కల్వకుర్తి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మాధవరెడ్డిని గురువారం కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల, శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్య క్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి జంగయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల ప్రధాన కార్యదర్శి బండి సుదర్శన్, తదితరులు ఉన్నారు.

# నూతన ఎస్సైకి సన్మానం

## - నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల నాయకులు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పోలీస్ స్టేషన్‌కి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ధరూర్ ఎస్సై విజయ్ కుమార్‌ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు మరియు కమిటీ నాయకుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలు వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు మాట్లాడుతూ ధరూర్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు ప్రతి ఒక్కరికీ సమన్యాయం అందించి సమస్యల పరిష్కారమే దిశగా సేవలు అందించాలని, అలాగే మండలంలోని శాంతిభద్రతలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పరుశరాముడు, జమ్మన్న, సీనియర్ నాయకులు అడవి ఆంజనేయులు, మల్దకల్, జగదీష్, మండల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, వామన్ పల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు వీరేష్, మద్దిలేటి, గోవిందు, దరెప్ప, స్వామి, రామకృష్ణ, కే.రామకృష్ణ, విజేంద్ర, ఆంజనేయులు, ఇస్మాయిల్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# పడమటి కురుమూర్తినీ పరామర్శించిన ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలంలో ఇటీవలే బైక్ ఆక్సిడెంట్‌లో గాయమైన పడమటి కురుమూర్తినీ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కిషన్ రావు, మహేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** విద్యుత్ అంతరాయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడి చిన్న మబ్బుల్ తెలిపారు. నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు 22.02.2024 గురువారం నాడు ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు 33%ఖు% శాంతినగర్-2 ఫీడర్ లో లైన్లకు తాకే చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం తో పాటు అలంపూర్ సబ్ -డివిజన్ పరిధిలోని శాంతినగర్ సెక్షన్ మరియు మానోపాడ్ సెక్షన్ల పరిధిలోని వివిధ 33/11%ఖు% సబ్ -స్టేషన్ లైన శాంతినగర్, రాజోలి, మానోపాడ్ మరియు కలుకుంట్ల(శ్రీనగర్) విద్యుత్ సబ్ -స్టేషన్లు మరియు ఆయా 11%ఖు% ఫీడర్లలో మెయింటైనెన్స్ పనులు (పనిచేయనటువంటి విద్యుత్ సామాగ్రి మార్చుట) చేయటం జరుగుతుంది. కావున పైన తెల్పిన ఆయా సబ్ -స్టేషన్ ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాం. కావున వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం చరిత్రాత్మక నిర్ణయం

### - బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజు



**మక్తల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో బీసీ ఐక్యవేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ కుల గణన నిర్ణయం చరిత్రాత్మక నిర్ణయం అని కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకాగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ కుల గణన చేయడం వల్ల బీసీల యొక్క సామాజిక స్థితిగతులు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వాలు. రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బీసీల జనాభా లెక్కలు లేనందున.న్యాయస్థానాలు రిజర్వేషన్లు కొట్టివేస్తున్నాయని అన్నారు. జనగణన వల్ల స్థానిక సంస్థల్లో చట్టసభలో బీసీల వాటా ఎంత ఉండాలో తెలుస్తుందని. విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపునకు జన గణన ఉపయోగపడుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీలో కులగణనపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించడం పట్ల బీసీఐక్య వేదిక పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు. స్థానిక మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి. బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కి.బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంకి. క్యాబినెట్ మంత్రులకు. కుల గణనపై చర్చలో పాల్గొన్న శాసనసభ్యులకు. ఆమోదానికి మద్దతు తెలిపిన.బిఆర్ఎస్. బిజెపి, సిపిఐ, యం.ఐ.యం పార్టీలకు, మక్తల్ నియోజకవర్గ యువత అధ్యక్షులు, అశోక్ గౌడ్, మండల కార్యదర్శి రవికుమార్, చిట్యాల ఆంజనేయులు, వెంకటప్ప తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన ఎంగరి గల్ల కాంతమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి స్పందించి తక్షణమే ఆర్థిక సహాయం కింద 4000 రూపాయలు పంపించారు బోడోల్ల చెన్నమ్మ మరణిం చడంతో ఆ కుటుంబానికి 4000 రూపాయలను పంపించారు ఆ రూపాయ లను జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు లు ఆ కుటుంబా లకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షుడు దేవరాజ్ యాదవ్, మండల యూత్ ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్, పూసల లక్ష్మణ్ కొంకి లక్ష్మణ్, కర్రేళ్ల బాలు ,చిన్న కురుమన్న ,పెద్ద కురుమన్న శ్రీకాంత్.

## నూతన సీసీరోడ్లను ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో రోడ్డును ప్రారంభించిన మండల అధ్యక్షులు రాములు యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి ఎన్ఆర్ జి ఎస్ నిధుల నుండి 34 లక్షలు గ్రామానికి మంజూరు చేశారని వారు తెలిపారు. గ్రామ ప్రజల తరపున సంతోషం వ్యక్తం చేస్తున్నమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ గౌడ్, కురుమన్న, కృష్ణకుమార్ రెడ్డి, మద్దిలేటి, వెంకటయ్య, ఏళ్ళాస్వామి, రంజిత్ కుమార్ బాలరాజు పాల్గొన్నారు.

## పార్టీలన్ని బీసీలకే సీటివ్వాలి

### - బీసీ సేన ఆధ్వర్యంలో డిమాండ్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** అన్ని రాజకీయ పార్టీలు మహబూబ్‌నగర్ పార్లమెంటు సీటును బీసీలకే కేటాయించానీ పలు బీసీ సంఘాల నాయకుల డిమాండ్ చేశారు. బీసీసేన ఆధ్వర్యంలోజడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బీసీసేన సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అధ్యక్షతన బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ ఉద్యోగుల సం ఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, రైతు రాజ్యం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎంబీ. బాలకృష్ణ, మూడ మాజీ డైరెక్టర్ బాద్మీ రవిశంకర్, ఫకీర్ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జహంగీర్ పాషా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మచ్చల శ్రీనివాస్ యాదవ్, పెద్ది వెంకటేష్, ప్రకాష్ చారి తదితర బీసీ నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీల జండాలు మోసే కూలీలు గానే బీసీలను అన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని అన్నారు. రాజకీయంగా ఎదుగుకుండా అణచివేస్తూ వార్డు మెంబర్ నుండి పార్లమెంటు స్థాయి వరకు రాజ్యాధికారంలోబీసీలకు రావాల్సిన వాటా ఇవ్వకుండా అగ్రకుల పార్టీలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ జపం చేసినప్పటికి జనాభా దామాషా బీసీలకు అసెంబ్లీ సీట్లుకేటాయించకుండా రాజకీయంగా అణచివేశాయని అన్నారు. ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడటానికి తన సొంత ఆస్తులను అమ్మి ఖర్చుపెట్టిన బెక్కం జనార్ధన్, చాలా ఏళ్ల నుండి మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుతున్న సంజీవ్ ముదిరాజ్ లకు అసెంబ్లీ సీటు కేటాయించ కుండ అవమానపరిచాయని, పదిహేను సంవత్సరాలుగా మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజవర్గంలో తన సొంత ఖర్చులతో పార్టీకార్యక్రమాలను మరోవైపుసేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న బండారి శాంతికుమార్ కు 2014-2019లో జరిగిన మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికలలో అవకాశం ఇవ్వలేదని అన్నారు. బిజెపి పార్టీ ఎన్నికలకు ముందు వలస వచ్చిన అగ్రకుల నాయకులకు పార్లమెంటు సీటు కేటాయించి తీరని అన్యాయం చేశారని, బీసీలుగా పుట్టడమే వాళ్లు చేసుకున్న పాపమా అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బి ఆర్ఎస్, బిజెపి పార్టీల బాధ్యతలను భుజాలపై మోసిన, బండారి శాంతి కుమార్ ,బె క్కం జనార్ధన్, సంజీవ్ ముదిరాజ్ లకు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఆయా పార్టీలు పార్లమెంటు సీటును కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి బీసీఏ తరులకు సీటు కేటాయించే పార్టీలకు డిపాజిట్ కూడా దక్కకుండా తగిన బుద్ధి చెప్పాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎతినే చెన్నయ్య, నాయి బ్రాహ్మణ సంఘం జడ్చర్ల పట్టణ అధ్యక్షులు నిరంజన్, గంగాపూర్ ఆంజనేయులు, బుద్ధ సముద్రం శంకర్, వీరేష్,బొల్లె మోని నిరంజన్, గొడుగు నర్సిములు, సురభి విజయ్ కుమార్, గోపాల్, మాచారం శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ లింగం పేట్ శేఖర్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని ఒంటరి చేసి ఓడించాలి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రాజు



**అలంపూర్ మేజర్ న్యూస్:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఒంటరి చేసి ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు అన్నారు. బుధవారం కేవీపీఎస్ కార్యాలయంలో లెనిన్ శత వర్ధంతి సందర్భంగా రెడ్ బుక్ డే నిర్వహించారు. లెనిన్ ఓ విప్లవ ఆయుధం అనే పుస్తకాన్ని సామూహిక పఠనం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ లెనిన్ 1924 జనవరి 21న చనిపోయారని లెనిన్ చనిపోయి 100 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లెనిన్ జీవిత చరిత్రకు సంబంధించిన సామూహిక పుస్తక పఠనం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు అలంపూర్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. 1870 ఏప్రిల్ 22న లెనిన్ జన్మించారని 17 ఏళ్ల వయసులోనే లెనిన్ విప్లవ కార్యాచరణ ప్రారంభమైందని జార్ చక్రవర్తి పాలనకు వ్యతిరేకంగా కార్మికులను రైతులను ప్రజలను సమీకరించి పోరాటం చేశారని జార్ చక్రవర్తి పాలన నుండి 1917 లో విప్లవం విజయవంతమై ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు తొలి కార్మిక వర్గ రాజ్యానికి అధినేతగా లే నిన్ను ఎన్నుకున్నారని కార్మికుల కర్షకుల సోవియట్ ప్రభుత్వం ఏర్పడిందని సోషలిస్టు ప్రభుత్వం నిలదొక్కుకునేలా చేయడానికి లెనిన్ నిరంతరం కృషి చేశారని అన్నారు లెనిన్ అందించిన పోరాట స్ఫూర్తితో కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ప్రజల మధ్య మత వైశ్యామ్యాలు పెంచి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి లబ్ది పొందాలని చూస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందని ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటాన్ని పోలీసుల ద్వారా అణిచివేయాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా రుణమాఫీ చేయకుండా రైతుల ఓట్లను కొల్లగొట్టడానికి వ్యవసాయ శాస్త్రవేత్త అయిన ఎమ్మెస్ స్వామినాథన్ కు భారతరత్న ఇచ్చారని విమర్శించారు ఈ సమావేశంలో సిపిఎం నాయకులు నాగరాజు ఆశన్న మాలిక్ భాష రఫీ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ హెచ్ వెంకటరమణ మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు. విద్యార్థులు కలెక్టర్‌గా సింధూ ప్రియ, డిఈఓగా కీర్తన, ప్రధానోపాధ్యాయు రాలుగా మొహమ్మద్ నయీం, మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారన్నారు. నిజ జీవితంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలన్నారు, పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ వెంకట రమణ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, జైపాల్, ఆంజనేయులు, దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు, పాండు, బాలరాజు ,అప్పారావు, శ్యామలాదేవి, శ్రీదేవి,రాధాదేవి, నిర్మల, సరిత భాయ్ ,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# జములమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్ములమ్మ, పరశు రామస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల(జాతర)సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రం లో బోడోల్ల చెన్నమ్మ, ఎంగరి గల్ల కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 10000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాలకు అందజేశారు మృతి చెందిన విషయాన్ని మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఆయన మానవ దృక్పథంతో స్పందించి ఈ రూపాయలను పంపించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివన్న నాగ శేషు యాదవ్ బాల పిరు చంద్రశేఖర్ బాలయ్య వెంకటయ్య శాంతయ్య యాదగిరి శంకర్ శివ కృష్ణయ్య శ్రీరాములు రాములు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని బుధవారం జరిగిన పలు శుభకార్య వేడుకల్లో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాగసానిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గొల్ల వాళ్ళ వాసు దేవుని ఆహ్వానం మేరకు అతని కుమారుడు సురేష్ నాయుడు వివాహానికి మాజీ మంత్రి హాజరై ఆశీర్వదించి తాంబూలాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, డీలర్ నాగరాజు, శేఖర్ నాయుడు, రాజు యాదవ్, సురేష్ గౌడ్ , హరీష్ గౌడ్, మురళి, ఎల్ల స్వామి, రాము, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




**శ్రీరంగాపూర్ మేజర్న్యూస్:** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన సప్పరి స్వామి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందిచి మేఘన్న చేయూత కింద ఆర్థిక సహాయం చేయాలని కోరారు. మండల కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రాజు మృతదేహానికి పూలమాలలు నివాళు లర్పించి, మృతునీ కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం తరపున ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవీద్, గుంటీ శివ, ఈశ్వర్, ఆంజనేయులు, బీసన్న, ఆంజనేయులు, సాయి నందన్, రాజు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పియూలో ఘనంగా ప్రపంచ మాతృభాషా దినోత్సవం




**మహబూబ్‌నగర్ పియు మేజర్న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం. కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు డా. యస్. సంధ్యారాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తెలుగు శాఖ ఆధ్యాపకులు డా. ఓ డివీంద్ర గౌడ్ , డా. జె. తిరుపతయ్య, సి. హెచ్. రాఘవేంద్ర రావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.. సంధ్యారాణి మన మాతృభాష తెలుగు యొక్క గొప్పదనాన్ని తెలియజేశారు. సమాజంలో తెలుగు తో పాటు అనేకమైన భాషలు కన్నడ,మారాటి మొదలగు భాషలు మాట్లాడేవాళ్ళు వారి వారి మాతృ భాషలు వారు స్వేచ్ఛగా మాట్లాడ వచ్చునని, తద్వారానే ఆయా మాతృ భాషలు రక్షించబడతాయి అని పేర్కొన్నారు. డా. బి. రవీంధ్ర గౌడు మాట్లాడుతూ, మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రపంచంలో సుమారు 7000 భాషలు వున్నాయి వాటిలో 300 భాషలు అంతరిచిపోయినవి, దాదాపు మరో 3000 భాషలు అంతరించే జాబికాలో వున్న విషయాన్ని యునెస్కో తెలియజేయడం జరిగిందంటే కొన్ని మాతృ భాషలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నవని చెప్పక తప్పదు. సుమారు 300 సంవత్సరాలు బ్రిటీష్ పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు. పశ్చిమ బెంగాల్ భారత్ లో మరియు తూర్పు బెంగాల్ పాకిస్థాన్ లో విలీనం కావడం జరిగింది. భాషా ప్రాతిపాధికన పాకిస్తానలో బెంగాలీ భాషపై జరిగిన దాడిని నిరసిస్తూ తమిళ భాశీయుల ఒక పెద్ద ఉద్యమం రావడం, అందులో పాకిస్థాన్ ప్రభుత్వం పోలీస్ చర్చలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం. ఆతర్వాత భాషా ప్రాతిపాధికన 1981 సంవత్సరంలో బంగ్లాదేశ్ ఒక దేశంగా ఏర్పడడం వారి మాతృభాష అయిన తమిళ భాషా గొప్పదనంగా చెప్పవచ్చు ఈ సందర్భానికి భాష కోసం తమిళులు చేసిన పోరాటానికి గుర్తుగా 1952 ఫిబ్రవరి 21 వారు అమరత్వం పొందిన రోజును ప్రతిసంవత్సరం "అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవంగా" 2000 సంవత్సరం నుండి జరుపుకోవాలని యునెస్కో నిర్ణయించడం జరిగింది. ఈ రోజు ప్రపంచంలోని అన్ని భాషలు వాటి సాహిత్యం, సంస్కృతి గొప్పదనాన్ని ప్రజలకు తెలియజేస్తూ సభలు, సమావేశాలు నిర్వహించి ఆయా మాతృభాషల గొప్పదనాన్ని తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో అనేక పోరాటాలకుభాషా సాహిత్యాలే ప్రధానమని చెప్పవచ్చు. తెలంగాణ ఉద్యమం కూడా మన భాషపైన, యాన పైన జరిగిన దాడివల్లనే ఉవ్వెత్తున ఎగిసి పడింది. భాష తో పెట్టుకుంటే ఎవ్వరైన బగ్గున అమాడిపోవల్సినదే. పరభాష జ్ఞాన్ని సంపాదించాలి. కానీ మాతృ భాషను మర్చిపోరాదు. ఒకభాషలో అక్షరాస్యులు ఐన ప్రజలు 30% వరకు ఆ భాష రాయడం చదువడం రాకపోతే ఆ భాష అంతరించి పోతున్న భాషల జాబితాలో చేరుతుంది. మన తెలుగు భాష అంతరించిపోకుండా భావితరాలకు అందించాల్సిన భాధ్యత మన అందరిపైన ఉంది అని పేర్కొనడం. తెలుగు మాతృభాషపై అందరికి అభిమానం ఉండాలని పేర్కొనడం జరిగింది. ఈ రోజు వ్యావహారిక భాషా పితామహులు గిడుగు రా0మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన తెలుగు భాషకు చేసిన సేవలు ఉపన్యాసాలు, భాషా గ్రంథాలు మొదలగు వాటిని గూర్చి సభను, విద్యార్థులను ఉద్దేశించి వివరించటం జరగింది. మన తెలుగు మాతృభాష ఔన్నత్యాన్ని, ఆవశ్యకతను, తెలుగు మాధుర్యాన్ని కొనియాడారు.. మరియు ఎం.ఏ తెలుగు విద్యార్థులు పాల్గొని తెలుగు భాష గొప్పదనాన్ని గూర్చి ఉపన్యాసాలు, పాటలు పాడి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అగ్ని ప్రమాదంలో గడ్డివాములతో పాటు గుడిసె దగ్ధం





**లింగాల, మేజర్న్యూస్:** మండల పరిధిలోని పద్మన్న పల్లి గ్రామంలో బుధవారం జరిగిన విద్యుత్ ఘాతంతో జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాముల పాటు, గుడిసె రైతులకు చెందిన వ్యవసాయ పనిముట్లు దగ్ధం కావడంతో సుమారు ఒక లక్ష 50వేల రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం పశుగ్రాసం కోసం బిచ్చయ్య అనే రైతు అప్పుచేసి వరిగడ్డిని, బుడ్డ పొల్లును కొనుగోలు చేసి ఎప్పటి మాదిరిగానే అన్ని రక్షణ చర్యలు చేపడుతూ భద్రపరిచినట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలడం వల్ల ఏర్పడిన నిప్పురవ్వల వల్ల గడ్డివాములను పడి మంటలు రేగడంతో పశుగ్రాసం, బుడ్డ పొల్లు, వ్యవసాయ పనిముట్లు పూర్తిగా అగ్నికి కాలి బూడిద కాగా 80 వేలు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. విపరీతమైన గాలివీచడం వల్ల మంటలు రేగి పక్కనే ఉన్న గుడిసె కూడా అగ్నికి దగ్ధమైంది. గుడిసెలో వంటసామాగ్రి, బట్టలు, నిత్యవసర వస్తువులు వ్యవసాయ పనిముట్లు మంటలో కాలీ బూడిద అయినట్లు బాధితుడు నారాయణ తెలిపారు.రూ. 70 వేల ఆస్తి నష్టం జరగగా కట్టు బట్టలే మిగిలాయని బాధితుడు నారాయణ వాపోయారు. సంఘటన స్థలానికి అచ్చంపేట అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను వ్యాపించకుండా చలార్చుడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ పరంగ తమకు ఆదుకోవాలని బాధితులు కోరారు.

# వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం – రూ.80 లక్షలు నష్టం





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని చిన్న అగ్రహారంలోని ఓ వస్త్ర దుకాణంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సుమారు రు.80లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు కే చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కథనం మేరకు.. గద్వాల జిల్లా కేంద్రంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి వస్త్రాల వ్యాపారం చేస్తున్నారు. బుధవారం ఉదయం షాట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే విషయాన్ని అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని దాదాపు మూడు గంటలు కష్టపడి ఫైర్ ఇంజన్ తో మంటలు అదుపు చేశారు. అయినా.. షాప్ లో ఉన్న అన్ని రకాలుగా వస్త్రాలు కాలిపోయాయని, దీంతో పూర్తిగా నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. తాము జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వ పరంగా తమను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. సంఘటన స్థలానికి స్థానిక ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ సందర్శించి బాధితుడు కి న్యాయం చేయడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా బిజెపి నాయకురాలు డీకే స్నిగ్ధరి, నాయకులు బండ్లల వెంకట్రాములు, కౌన్సిలర్ పాండు పరిశీలించారు. అదేవిధంగా జడ్పి ఛైర్పర్సన్ సరితా తిరుపత్య ఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు.

## ముఖ్యమంత్రి సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**మరికల్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కోస్గిలో జరిగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బెలగుంది వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి చేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య. యూత్ అధ్యక్షుడు అంజిరెడ్డి. సోషల్ మీడియా అధ్యక్షుడు చెంగిడి ఆంజనేయులు. మండల ప్రధాన కార్యదర్శి జింగిడి రవి. ఓబిసి మండల ఉపాధ్యక్షుడు గొల్ల రాజు. పట్టణ యూత్ అధ్యక్షుడు టైసన్ రఘు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంత మొగులయ్య. భీమ్ రెడ్డి. గడ్డం శ్రీనివాసులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామానికి కరెంటు పోల్స్ వీపనగండ్ల నుండి తెస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడంతో ట్రాలీ బోల్తా పడి ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఫిర్యాదు చేయడంతో 14/17/యస్ 304 %ూ%337 మరియు 279 ఐపీసీ అప్పటి ఏఎస్ఐ తిరుపాజి వనపర్తి సిఐ వెంకటేశ్వర్లు ఇన్వెస్టిగేషన్ చేసి రోడ్డు ప్రమాదంలో కేసులో తెలుగు రమణ మోని బీచుపల్లి తండ్రి పుల్లయ్య (35) వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ నల్లగొండ గ్రామానికి చెందిన 22 మంది సాక్షులతో జిల్లా సెకండ్ అడిషనల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత కోర్టు కానిస్టేబుల్ స్వామి జడ్జి ముందు ప్రవేశపెట్టి వాదోపవాదములు విన్న సెకండ్ అడిషనల్ జడ్జి జానకి కేసు నమోదు చేసిందని ఒక సంవత్సరము జైలు శిక్ష విధిస్తూ 1000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి చిన్నంబావి ఎస్సై రమేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వీరారెడ్డి





**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తికి కొత్త అడిషనల్ ఎస్పీ సాయిధ రిజర్వ్ పోలీస్ అధికారిగాగా వీరారెడ్డి బదలీపై హైదరాబాద్ ఇంటెలిజెన్సీ నుండి వనపర్తికి అడిషనల్ ఎస్పీగా ఏఆర్‌గా రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం వనపర్తి ఏఆర్ అడిషనల్ ఎస్పీగా వీరారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా వచ్చిన అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ వీరారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు పూర్తి స్థాయిలో పని చేస్తానని ఆయన తెలిపారు.

## చిన్న రాజమూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎర్రగొల్ల ప్రేమ్ కుమార్ యాదవ్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామము లో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామ అధ్యక్షులుగా ఎన్నిక సందర్భంగా. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎర్రగోల్ల ప్రేమ్ కుమార్ యాదవ్ ను ఎన్నుకున్నట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు కట్టుబడి ఉంటనని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జీఎం అర్ మధుసూదన్ రెడ్డి వారి ఆశీస్సులతో ఈ రోజు నన్ను ఎన్నుకున్నందుకు వారికి కూడా కృతజ్ఞతలు. తెలియజేస్తున్నానని గ్రామ కాంగ్రెస్ నాయకులకు కూడా ధన్యవాదాలు తెలుపుతున్నానని వారు అన్నారు.

# ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### - ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో సుమారు 4400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా కోసిగి పట్టణానికి చేరుకొని ఫుట్ బాల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన మహిళ స్వయం సహాయక సంఘాల ఆత్మీయ సమావేశానికి హాజరుకాగా, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అక్కడే







ఏర్పాటుచేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వారితో ముచ్చటించారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో వారితో ముఖాముఖి మాట్లాడారు. వివిధ మహిళా సంఘాల తరపున, శ్రీదేవి, పోలేపల్లి గ్రామం నుండి పద్మమ్మ, కోసిగి మండలం ఈజీపూర్ నుండి వికలాంగురాలైన మొగులమ్మ ,వికారాబాద్ జిల్లా హుస్నాబాద్ గ్రామానికి చెందిన వసంత, దౌల్తాబాద్ చెందిన యశోదమ్మ, శ్రీదేవిలు వారు మహిళ సంఘాలలో చేరి సాధించిన విజయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు.హజమ్మ జోగిని వ్యవస్థ పై మాట్లాడారు. వారితో ముఖాముఖి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని అని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధిలో భాగస్వామ్లను చేస్తామని తెలిపారు. కుటుంబం ఆర్థికంగా బాగుపడాలంటే ఆడపిల్లల చేతిలో నగదు ఉండాలన్నదే తమ ఉద్దేశం అని ,దీనిని దృష్టిలో ఉంచుకొని సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. ఇదివరకే మహిళా సంఘాలకు రాష్ట్రంలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ కళాశాలలు, హాస్టల్ల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని అప్పగిస్తామని తెలపడం జరిగిందని, దీంతో పాటు నూతన మిషన్లు ఇస్తామని,ఆర్థిక సహకారం అందిస్తామని,దీంతో గ్రామీణ మహిళలు బలపడతారని తెలిపారు.గతంలో కోస్గి ప్రాంతంలో మహిళా సంఘాలు కందులను కొనుగోలు చేసి ఒక్కొక్కసారి నష్టాలను చవి చూశారని ,ఇప్పుడు అలా కాకుండా ఐకెపి ద్వారా రుణాలను ఇవ్వడమే కాకుండా, ఐకెపి సంఘాలను బలోపేతం చేస్తామని, పంటలన్నింటిని ఐకెపి ద్వారా కొనుగోలు చేస్తామని, బట్టలు కుట్టే పనితో పాటు, ఇతర పనులు కల్పిస్తామని తెలిపారు. కొడంగల్ ప్రాంతానికి 4000 కోట్ల రూపాయలతో కృష్ణాజిల్లాలను తీసుకురాను న్నామని, 500 కోట్లతో రహదారులను తేవడమే కాకుండా, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అన్నింటిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చామని,, భవిష్యత్తులో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి కొడంగల్ కు వచ్చి విద్యను అభ్యసించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు.12 కోట్ల రూపాయలతో జూనియర్ కాలేజ్ తీసుకువచ్చామని, బిసి వెల్ఫేర్ పాఠశాలను, కోసిగిలో డిగ్రీ కళాశాల వెటర్నరీ కళాశాలను తీసుకురావడం జరిగిందని పిల్లలను బాగా చదివించినప్పుడే మనం బాగుపడతామని, అందువల్ల బాగా చదివించాలని పిలుపునిచ్చారు. గతంలో ఈ ప్రాంతంలో చదువుకునేందుకు అవకాశాలు లేవని ఇప్పుడు అన్ని అవకాశాలను కల్పిస్తామని అన్నారు. కోసిగి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా కోస్గి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి 4400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. పోలేపల్లి ,హుస్నాబాద్ గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాలను మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 177 కోట్ల ,53 లక్షల, 97 వేల రూపాయల చెక్కును 3083 మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. కోస్గి పట్టణానికి నారాయణ రెడ్డి అనే వ్యక్తి అందించిన అంబులెన్స్ ను ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లురవి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి ,శాసనసభ్యులు ఏన్నం శ్రీనివాసరెడ్డి, వంశీకృష్ణ ,చిట్టెం ఫర్నికా రెడ్డి,వకిటి శ్రీహరి, కసిరెడ్డి నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, కమిషనర్ అనిత రామచంద్రన్, ఆథేర్ సిన్హా, ఉమర్ జలీల్, నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నకల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుంది

### - నరేంద్ర మోడీ తోనే బిజెపి ప్రభుత్వం అభివృద్ధి సాధ్యం - కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుంది అని. నరేంద్ర మోడీ తోని బిజెపి ప్రభుత్వం అభివృద్ధి సాధ్యమని. కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షులు. కిషన్ రెడ్డి. బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ. అన్నారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గ బిజెపి కార్యకర్తలకు పార్టీ అధిష్టానం సూచన మేరకు దేవరకద్ర నియోజకవర్గంలో విజయ సంకల్ప బస్సు యాత్ర కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న. కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి. అధ్యక్షులు కిషన్ రెడ్డి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ. మహబూబ్నగర్ పార్లమెంట్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి. ముక్కు. నాయకులు. దేవరకద్ర.నియోజకవర్గ.నాయకులు. కొండ ప్రశాంత్ రెడ్డిలు పాల్గొని.విజయ సంకల్ప సభ యాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం భారతదేశానికి చేసింది శూన్యం.అని.తర్వాత పది. సంవత్సరాలు నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ 10 వ స్థానం నుండి 5 వ స్థానానికి వచ్చిందని అన్నారు. 500 సంవత్సరాల భారతీయుల రామ మందిరం కలను నెరవేర్చిన బిజెపి పార్టీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. కావున ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని నరేంద్ర మోడీ మళ్లీ వస్తారని నరేంద్ర మోడీ వస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారు.అన్నారు అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం నుండి ఒక లక్ష 80.వేళ ఓట్లు భారతీయ జనతా పార్టీకి ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మహబూబ్నగర్ పార్లమెంటు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి సీనియర్ నాయకులు శాంతి కుమార్ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వివిధ ముఖ్య రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 24న పియూలో జాబ్‌మేళా

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** 24న ఎంఎస్ఎన్ ల్యాబ్స్ హైదరాబాద్ వారు పాలమూరు విశ్వవిద్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ ,డాక్టర్ చంద్ర కిరణ్ బుధవారం నాడు ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎం ఎస్సి చేమిస్ట్రీ,,ఎం ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న వారు పూర్తయిన విద్యార్థులు 24 న యూనివర్సిటీ పిజి కళాశాల పాలమూరు విశ్వవిద్యాలయం ఉదయం 10 గంటల నుండి ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు క్వాలిటీ అస్యూరెన్స్ మరియు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో ఉద్యోగం ఇవ్వబడుతుందన్నారు. ఎం ఫార్మసీమరియు ఎం ఎస్సి కెమిస్ట్రీ అభ్యర్థులకు జీతం రూ. సంవత్సరానికి 2.5 లక్షలు ఉంటుంది. ఎంపిక విధానం: టెక్నికల్ పేపర్ మరియు ఇంటర్వ్యూ నిర్వహిస్తాస్తు. పూర్తి వివరాలకు 9849445877ను సంప్రదించాలని తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని సన్మానించిన జిల్లా కలెక్టర్



**గద్వాల టౌన్ :** పాలమూరు విశ్వావిద్యాలయ పరిధిలో నాల్గవ కాన్వాకేషన్ బి.ఎస్సి విభాగంలో శ్రీ సత్యసాయి డిగ్రీ మరియు పిజీ కళాశాల విద్యార్థిని రుక్సాన బేగం ఆరు సెమిస్టర్లలో కలిపి 94 శాతం మార్కులతో గోల్డుమెడల్ సాధించింది. పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నూరు కళాశాలల నుంచి కేవలం ఈ విద్యార్థిని మాత్రమే అత్యధిక శాతం మార్కులు సాధించినందుకు గాను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ %దీవీ% సంతోష్ బుధవారం రోజు విద్యార్థినిని కలెక్టర్ తన ఛాంబర్ లో సన్మానించారు, ఈ విద్యార్థిని త్వరలో యూనివర్సిటీలో జరిగే ఫోర్త్ కన్వకేషన్ ప్రోగ్రామ్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డుమెడల్ కూడా అందుకోనుంది. అదేవిధంగా ఈ విద్యార్థిని ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ ఫోర్త్ పరీక్షలలో కూడా జిల్లా మొదటి ర్యాంక్ సాధించింది, ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ ఫోర్త్ ఫలితాలలో జిల్లా స్థాయిలో మొదటి సాధించినందుకు అభినందిస్తూ రుక్సానా తదుపరి సివిల్స్ పై దృష్టిసారించాలని కలెక్టర్ సూచించారు. శ్రీ సత్యసాయి డిగ్రీ మరియు పిజి కళాశాల స్థాపించిన అనతి కాలంలోనే గద్వాల పేరుప్రతిష్టలను రాష్ట్రస్థాయిలో నిలిపిన కళాశాల కరస్పాండెంట్ మాకం బీచుపల్లి, ప్రిన్సిపల్ మాకం వినీలబాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, కళాశాల అధ్యాపక బృందం జ్యోతి, సునీత, శారద, ఖయుమ్, అనిల్, అర్షియా, పారిజాత, అనిల్ కుమార్, విజయ్ కుమార్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎల్లికట్టలో 65 లక్షల నిధులతో సిసి రోడ్లు ప్రారంభం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎల్లి కట్ట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూ రైన 65 లక్షల రూపాయల 13 సీసీ రోడ్ల ను గురువారం మాజీ సర్పంచ్ జాజాల రమా దేవి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామాభివృద్దే తమ లక్ష్యమని గ్రామాన్ని అన్ని హంగులతో అభివృద్ధి పరుస్తామన్నారు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సీసీ రోడ్లను నాణ్యతగా సకాలంలో పూర్తిచేయాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వర్ణలత, నాయకులు రాకేష్ కుమార్, భూపాల్ రెడ్డీ, జటపోల్, నంద్యా నాయక్, యాదగిరి, నోముల బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డీ, కంటం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మంతటి గ్రామంలో వృద్దులకు వైద్య సంచార వైద్య శిబిరం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామంలో వృద్దులకు సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లాడుతు. నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డా. సుధాకర్ లాల్ గారి ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్స్ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంచార వైద్య శిబిరం లో 92 మంది వృద్దులకు రక్త పరీక్షలు, బి.పి. పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, మెంబర్ కృష్ణ రావు, వైద్య అధికారులు కేశవులు, అనురాధ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోహైలుద్దిన్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఒకే సారి ఐదు ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్ అభినందించారు. కల్వకుర్తి పట్టణంలోని విస్డం పాఠశాలలో విద్యను అభ్యసించిన సోహైలుద్దిన్ ఇటీవల టీఎస్పీఎస్సీలో విడుదల చేసిన టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ ఓవర్సర్ పరీక్షలలో మొదటి ర్యాంక్ సాధించాడు .అంతే కాకుండా సొహైలుద్దిన్ టీఎస్పీఎస్ సి నిర్వహించిన పరీక్షల్లో 5 ఉద్యోగాలు సాధించాడు, ఈ సందర్భంగా సోహైలుద్దిన్ ను మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం వైస్ చైర్మన్ షాహిద్ శాలువతో ఘనంగా సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలరన్నారు, ఉపాధ్యాయులు చూపిన మార్గంలో నడిచి ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవానీ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ మాత్యు,డైరెక్టర్ లు రవీందర్, అప్జల్,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే విజయుడు







**ఐజ మేజర్‌న్యూస్ :** బుధవారం రోజు అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండల పరిధిలోని ముండ్లదిన్నె గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం వంటశాలను పరిశీలించి అక్కడ వండిన వంటలను పరిశీలించి విద్యార్థులను భోజన వసతులపై విద్యావస్థలపై అడిగి తెలుసుకుని మధ్యాహ్నం భోజనం విద్యార్థిని విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ గదా ప్రభుత్వం లో ఎలాంటి అవకత లేకుండా మంచిగా పౌష్టికమైన ఆహారం అందించిందని అలాగే ఈ ప్రభుత్వం కూడా కొనసాగాలని లేనిపక్షంలో ప్రభుత్వంతో పోరాడైన మీకు పౌష్టికాహారమైన అందిస్తానని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో ఆరో వార్డు కాలనీలో సి.సి. రోడ్డుకు భూమి పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మరియు దేవరకద్ర జడ్పిటిసి అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత, ఆరో మాజీ వార్డ్ నెంబర్ బాలన్న, మాజీ ఉప సర్పంచ్ నీలి నరసింహులు, ప్రభు, గోపాల్, వడ్లసూరి, మహేష్, ఆంజనేయులు, నరేష్ రవీందర్ రెడ్డి ,నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నెపు రెడ్డి, కృష్ణయ్య యాదవ్, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
8008622757